బాక్సింగ్ బౌట్‌పై లింగ వివాదం

'ఆమె' పోటీల్లోకి 'అతడు'

ఇమానె ఖలీఫ్‌ను ఐవోసీ అనుమతించడంపై ప్రపంచవ్యాప్తంగా విమర్శల వెల్లువ › 14



మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



మూడో మెడల్ లోడింగ్..

ఒలింపిక్స్‌లో 25 మీటర్ల పిస్టల్ ఈవెంట్ ఫైనల్‌కు మను భాకర్ › 14

శనివారం SATURDAY 3.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14 Pages: 14 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 39 ‖ వెల (Price) రూ.6.50 | చతుర్దశి

శనివారం, సూర్యోదయం: 5-56, సూర్యాస్తమయం: 6-48. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ రుతువు ఆషాఢ మాసం కృష్ణ పక్షం తిథి: చతుర్దశి పగలు 3-51 వరకు. నక్షత్రం: పునర్వసు పగలు 11-59 వరకు, తదుపరి పుష్యమి. వర్జ్యం: రాత్రి 8-28 నుంచి రాత్రి 10-10 వరకు. రాహుకాలం: ఉదయం 9-09 నుంచి ఉదయం 10-45 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 5-57 నుంచి ఉదయం 7-39 వరకు. అమృతకాలం: ఉదయం 9-28 నుంచి ఉదయం 11-08 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# జాబ్‌లెస్ క్యాలెండర్

## ఎన్ని పోస్టులు నింపుతామో చెప్పకుండానే సర్కార్ ప్రకటన

## నోటిఫికేషన్, పరీక్షా తేదీలూ లేకుండా అసెంబ్లీలో విడుదల

- చట్టబద్ధత కల్పించకుండానే తూతూమంత్రంగా ప్రకటన
- గ్రేడ్-2 ల్యాబ్ టెక్నీషియన్ పరీక్షకు ప్రిపరేషన్ టైమ్ ఏది?
- అర్హత పరీక్ష టెట్‌ను కూడా క్యాలెండర్‌లోనే కలిపేసిండ్రు
- యూపీఎస్సీ తరహా అంటే ఇదేనా?.. నిరుద్యోగుల ప్రశ్న
- వివరాలుంటేనే జాబ్ క్యాలెండర్ అంటారని విమర్శలు



సభలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తున్న భట్టి

> మేం అధికారంలోకి రాగానే తొలి ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీచేస్తాం. ఏ ఉద్యోగాన్ని ఎప్పుడు భర్తీ చేస్తామో.. ఏ తేదీన పరీక్ష నిర్వహిస్తామో యూపీఎస్సీ తరహా జాబ్ క్యాలెండర్‌ను ప్రకటిస్తాం. జూన్ 2నాటికి అన్ని శాఖల్లోని ఖాళీలతో జాబ్ క్యాలెండర్‌ను ప్రకటించి, సెప్టెంబర్ 17లోపు నియామకాలు పూర్తిచేస్తాం. జాబ్ క్యాలెండర్‌పై అసెంబ్లీలో చర్చించి చట్టబద్ధత కల్పిస్తాం.
>
> -అసెంబ్లీ ఎన్నికల ముందు నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఇది.

హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : 'అదిగో జాబ్ క్యాలెండర్.. ఇదిగో జాబ్ క్యాలెండర్' అంటూ నిరుద్యోగులను ఊరించిన రేవంత్‌రెడ్డి సర్కారు, తాజాగా ఖాళీల వివరాల్లేని.. నోటిఫికేషన్, పరీక్షల తేదీల్లేని జాబ్ క్యాలెండర్‌ను అసెంబ్లీలో శుక్రవారం ప్రకటించి ఉసూరుమనిపించింది. జాబ్ క్యాలెండర్‌లో మొత్తం 20 రకాల షెడ్యూళ్లను ప్రకటించగా వీటిలో అర్హత పరీక్ష అయిన టెట్ రెండు సార్లు ఉన్నది. మిగతా 18లో గ్రూప్ -1, 2, 3 నోటిఫికేషన్లు గతంలో జారీ అయినవే కావడం గమనార్హం. పరీక్షలు మాత్రమే నిర్వహించాల్సి ఉన్న వీటిని కూడా కొత్త జాబ్ క్యాలెండర్‌లో ప్రకటించి కాంగ్రెస్ సర్కారు తన ఖాతాలో వేసుకున్నది. యూపీఎస్సీ ఏటా జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తుంది. నోటిఫికేషన్ తేదీ, దరఖాస్తు గడువు, రాత పరీక్ష తేదీ లాంటి పూర్తి వివరాలు అందులో పొందుపరుస్తుంది. కానీ రేవంత్ సర్కారు ప్రకటించిన › 2వ పేజీలో

## 'క్యాలెండర్ బోగస్'

- నినాదాలతో దద్దరిల్లిన అసెంబ్లీ
- సభలో జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసిన డిప్యూటీ సీఎం
- చర్చకు పట్టుబట్టిన బీఆర్‌ఎస్..
- ససేమిరా అన్న అధికారపక్షం
- 2 లక్షల ఉద్యోగాలని చెప్పి 2 పోస్టులైనా చూపలేదు: కేటీఆర్
- సభలో ప్రకటనపై సమాధానం ఇవ్వాల్సినఅవసరం లేదన్న భట్టి
- సర్కారు వైఖరికి నిరసనగా వాకౌట్ చేసిన బీఆర్‌ఎస్

## సీఎంపై సభాహక్కుల నోటీస్

- విద్యుత్తు మీటర్లపై సభను తప్పుదోవ పట్టించారు
- మహిళా సభ్యులను రేవంత్ అవమానపరిచారు
- అసెంబ్లీ స్పీకర్‌కు బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేల ఫిర్యాదు

› 10

## త్వరలో కొత్త రెవెన్యూ చట్టం

- 2 మండలాల్లో పైలట్ ప్రాజెక్టు: పొంగులేటి
- భూ వివాదాల పరిష్కారానికే ధరణి తెచ్చాం
- మళ్లా దళారుల రాజ్యం తెస్తే సహించం: పల్లా



నిరుద్యోగులను కాంగ్రెస్ సర్కార్ మోసగించిచడాన్ని నిరసిస్తూ శుక్రవారం సాయంత్రం గన్‌పార్క్‌లోని అమరుల స్థూపం వద్ద ఆందోళనకు దిగిన ఎమ్మెల్యేలు, బీఆర్‌ఎస్ నాయకులు కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కోవా లక్ష్మి, మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు



## గన్‌పార్కు వద్ద బీఆర్‌ఎస్ నిరసన

- కాంగ్రెస్ మోసంపై శాసనసభ్యుల ఆందోళన
- నిరుద్యోగుల కోసం పోరాడుతామని వెల్లడి
- ఈడ్చుకెళ్లి అరెస్టు చేసిన పోలీసులు › 3

# రాహుల్.. అశోక్‌నగర్ వచ్చే దమ్ముందా?

## రేవంత్‌రెడ్డీ.. మొగోడివైతే సెంట్రల్ లైబ్రరీకి రా

## మీరొక్క ఉద్యోగమిచ్చినట్టు నిరూపించినా రాజీనామా

- దుశ్శాసన సభలా మారిన అసెంబ్లీ.. దానం సభ్యత్వాన్ని రద్దు చేయాలి: కేటీఆర్
- ఇది శాసనసభ చరిత్రలోనే బ్లాక్ డే.. నిరుద్యోగులకు కాంగ్రెస్ సర్కారు ధోకా
- రాహుల్‌గాంధీ క్షమాపణ చెప్పకుంటే ఢిల్లీకి వెళ్లి నిలదీస్తాం : హరీశ్‌రావు

హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ) : 'తొమ్మిది నెలల కిందట ఉద్యోగాల పేరిట ఎంత డ్రామా చేసిండ్రు..కేసీఆర్ అసలు ఉద్యోగాలే ఇవ్వలేదన్నట్టు తప్పుడు ప్రచారం చేసిండ్రు. అధికారంలోకి వస్తే రెండు లక్షల ఉద్యోగాలని పత్రికల్లో ఊదరగొట్టే విధంగా అక్రమ సంపాదనతో కాంగ్రెస్ నాయకులు ప్రకటనలిచ్చిండ్రు. రాహుల్ గాంధీని అడుగుతున్న, నువ్వు ప్రామిస్ చేసిన రెండు లక్షల ఉద్యోగాలేవీ?' అంటూ బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయని, మరి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాలు ఏవని ఎద్దేవాచేశారు. కాంగ్రెస్ వాళ్లు బయట కనబడితే నిరుద్యోగులు తన్నితరిమేసే పరిస్థితి ఉన్నదని దుయ్యబట్టారు. అందుకే నాలుగు కాగితాల మీద ఏది పడితే అది రాసుకొచ్చారని, అది జాబ్ క్యాలెండర్ అని ప్రకటించారని › 3వ పేజీలో



## 'ఏయ్.. నీయమ్మ..! తోలుతీస్తా.. నా కొడకా!'

- గౌరవ సభలో దానం బూతులు
- 'అంతు తేలుస్తా' అంటూ హెచ్చరిక
- జుగుప్సాకర వ్యాఖ్యలతో అవాక్కైన సభ
- చర్యలకు పట్టుబట్టిన బీఆర్‌ఎస్
- అంత జరుగుతున్నా రేవంత్ మౌనం
- 'షేమ్ షేమ్' అంటూ బీఆర్‌ఎస్ వాకౌట్
- సభ్యుల ఒత్తిడితో చివరికి 'చింతిస్తున్నా'నన్న దానం › 10



## కలెక్షన్లలో కలెక్టర్లు

- ధరణికి ముందు వీఆర్‌ఏలు, పట్వారీలు వందో రెండొందలు తీసుకునేవాళ్లు
- ఇప్పుడు కలెక్టర్లు కలెక్షన్ కింగులయ్యారు
- ఇష్టానుసారంగా భూములు కాజేశారు
- కాంగ్రెస్ ఎమ్మెల్యే శంకరయ్య వివాదాస్పద వ్యాఖ్యలు › 10

## యాప్స్ టోపీ

- దేశంలో టాప్ యాప్స్‌లో 'డార్క్ ప్యాటర్న్స్'
- నాలుగు రకాలుగా వినియోగదారులకు టోకరా
- విశ్లేషించిన 53 యాప్స్‌లో 52 ఇలాంటివే
- జాబితాలో నెట్‌ఫ్లిక్స్, ఓలా, స్విగ్గీ తదితరాలు › 7

## 4.5 లక్షల కోట్లు ఔట్

- స్టాక్ మార్కెట్ నష్టాలతో ఒక్క రోజే భారీగా ఆవిరైన సంపద
- సెన్సెక్స్886, నిఫ్టీ 293 పాయింట్లు పతనం › 8




## నది దిశ మార్పుతోనే విలయం

- వయనాడ్‌లో కొనసాగుతున్న గాలింపు చర్యలు
- దొరకని 300 మంది ఆచూకీ
- 334కి చేరిన మృతుల సంఖ్య

› 7

## మరో 4 రోజులు వర్షాలు

› 11



# మాజీ సర్పంచులపై దమనకాండ

## పంచాయతీల పెండింగ్ బిల్లుల కోసం చేపట్టిన నిరసనపై ఉక్కుపాదం



హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద సెక్రటేరియట్ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను అడ్డుకుని అరెస్ట్ చేస్తున్న పోలీసులు

- సచివాలయానికి రాకుండా అడ్డుకున్న పోలీసులు
- ముందురోజు రాత్రి నుంచే నేతల గృహనిర్బంధం
- రాష్ట్రవ్యాప్తంగా 6వేలమందికి పైగా అక్రమ అరెస్ట్
- 14 పోలీస్ స్టేషన్లకు మాజీ సర్పంచుల తరలింపు
- రూ.1500 కోట్ల బిల్లులు నిలిపివేసిన ప్రభుత్వం
- చెల్లించాలని అడిగితే మమ్మల్ని అరెస్టు చేస్తారా?
- ప్రభుత్వ నిర్బంధంపై సర్పంచుల సంఘం ఆగ్రహం
- ఆందోళనకు సంఘీభావం తెలిపిన బీఆర్‌ఎస్
- ఠాణాలకు వెళ్లి సర్పంచులకు మద్దతు తెలిపిన హరీశ్‌రావు, గంగుల, సంజయ్, దేశపతి, ఎర్రోళ్ల › 11



# డెంగ్యూ డేంజర్ బెల్స్

## 2071 ప్రాంతాల్లో విజృంభించే అవకాశం

## 65 లక్షలకుపైగా జనాభాకు పొంచి ఉన్న ముప్పు

హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్రానికి డెంగ్యూ ముప్పు పొంచి ఉన్నదని, అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. హెల్త్ సెక్రటరీ క్రిస్టినా జడ్ చోంగ్తు నేతృత్వంలో వైద్యశాఖ ఉన్నతాధికారులు శుక్రవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, డీఎంహెచ్‌వోలతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా 2071 ప్రాంతాల్లో డెంగ్యూ విజృంభించే అవకాశం ఉన్నదని హెచ్చరించారు. ఆయా ప్రాంతాల్లో కలిపి మొత్తం 65.62 లక్షల మంది ప్రజలు నివసిస్తున్నట్టు చెప్పారు. వారంతా ముప్పు అంచున ఉన్నట్టు స్పష్టంచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి, ఖమ్మం, నిజామాబాద్, సంగారెడ్డి, వరంగల్‌లో కేసులు ఎక్కువగా నమోదయ్యే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దోమల నివారణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 500 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. టీహబ్స్‌కు అదనంగా 42 డెంగ్యూ పరీక్షా కేంద్రాలను నిర్వహిస్తున్నామని, అన్ని బ్లడ్ బ్యాంకుల్లో ప్లేట్‌లెట్లను అందుబాటులో ఉంచామని వివరించారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక ప్రతిస్పందన బృందాలను నియమించినట్టు తెలిపారు.

# డిగ్రీ ఫెయిలైనోళ్లే ప్రైవేట్ టీచర్లు

## సర్కారు బడుల్లో నిరుడు కంటే 2 లక్షల అడ్మిషన్లు తగ్గాయి

- విద్యకు బడ్జెట్‌లో 10 % నిధులు కేటాయించలేకపోయాం
- ఉపాధ్యాయులు తేనెటీగల్లాంటోళ్లు.. హాని చేస్తే ఎదురుదాడే
- టీచర్లతో 'ముఖాముఖి'లో ముఖ్యమంత్రి రేవంత్



హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలోని ప్రైవేట్ స్కూళ్లల్లో ఇంటర్ పాసైనోళ్లు.. డిగ్రీ ఫెయిలైనోళ్లే పాఠాలు చెప్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. సర్కారు స్కూళ్లల్లో పనిచేసే వారితో పోల్చితే సగం చదువు చదువుకున్నోళ్లే ఈరోజు ప్రైవేట్ పాఠశాలల్లో బోధిస్తున్నారని చెప్పారు. ప్రైవేట్ టీచర్లు సర్కారు టీచర్ల కంటే గొప్పవారేమీ కాదని వ్యాఖ్యానించారు. శుక్రవారం హైదరాబాద్ ఎల్బీస్టేడియంలో 'నూతనంగా పదోన్నతి పొందిన టీచర్లతో ముఖ్యమంత్రి ముఖాముఖి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సభలో సీఎం మాట్లాడుతూ 'ఎంఏ, బీఈడీ, డాక్టరేట్ వంటి ఉన్నత చదువులు చదువుకున్నోళ్లు సర్కారు టీచర్లుగా పనిచేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఇంటర్ పాసైనోళ్లు, డిగ్రీ ఫెయిలైనోళ్లు పాఠాలు చెప్తున్నారు' అని తెలిపారు. టీచర్లు తేనేతుట్టెలాంటివారు అని, వారిని ముట్టుకోవద్దని చాలా మంది సలహానిచ్చారని గుర్తుచేశారు. తమకు హాని చేయాలని చూస్తే తేనెటీగల్లా టీచర్లు ఎదురుదాడిగి దిగుతారని చెప్పిన సీఎం.. టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని వెల్లడించారు.

### 10% నిధులు ఇవ్వలేకపోయాం

రాష్ట్రంలో విద్యకు 10 శాతం నిధులు కేటాయిస్తామని చెప్పి, తాము బడ్జెట్‌లో 7.3 శాతం మాత్రమే కేటాయించామని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. విద్యకు రూ.30 వేల కోట్లు కేటాయించాల్సి ఉండగా, ఇతర హామీల అమలు దృష్ట్యా తాజా బడ్జెట్‌లో రూ.21 వేల కోట్లు మాత్రమే కేటాయించామని తెలిపారు. 'ప్రభుత్వ పాఠశాలల్లో గత ఏడాది కంటే రెండు › 13వ పేజీలో

> ప్రభుత్వ బడుల్లో గత ఏడాది కంటే ఈసారి 2లక్షలకు పైగా అడ్మిషన్లు తగ్గినయ్. 30 వేల సర్కారు పాఠశాలల్లో 26 లక్షల మంది ఉంటే అదే 10 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 33 లక్షల మంది విద్యార్థులున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో సర్కారు టీచర్లకంటే గొప్ప టీచర్లున్నరా?
>
> - సీఎం రేవంత్


## ఖమ్మం-హైదరాబాద్ హైవేపై కొత్త ఫ్లైఓవర్

- 'టేకుమట్ల-రాయినిగూడెం' మధ్య మంజూరు
- ఫలించిన ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ప్రయత్నం
- కేంద్ర మంత్రి గడ్కరీకి ధన్యవాదాలు తెలిపిన ఎంపీ



హైదరాబాద్, ఆగస్టు 2 (నమస్తే తెలంగాణ): ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళ్లే ప్రయాణికుల కష్టాలు త్వరలో తీరనున్నాయి. బీఆర్‌ఎస్ ఎంపీ, పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర కృషితో టేకుమట్ల-రాయినిగూడెం మధ్య ఫ్లైఓవర్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. హైదరాబాద్-విజయవాడ 65వ నంబర్ జాతీయ రహదారిలో టేకుమట్ల గ్రామం దాటిన తర్వాత ఖమ్మంకు కొత్త రోడ్డు నిర్మించిన సంగతి తెలిసిందే. అయితే ఖమ్మం నుంచి హైదరాబాద్ వచ్చే వాహనాలు ఈ హైవేను దాటేందుకు సూర్యాపేట వైపు రాయినిగూడెం గ్రామం వరకు సుమారు సుమారు 2 కిలో మీటర్లు ప్రయాణించి యూటర్న్ తీసుకోవాల్సి వస్తున్నది. ఇది వాహనదారులకు ఇబ్బందిగా, ప్రమాదకరంగా మారింది. పలు ప్రమాదాలు కూడా జరిగాయి. ఈ విషయాన్ని కేంద్ర ఉపరితల రవా ణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని ఎంపీ వద్దిరాజు రవిచంద్ర స్వ యంగా పలుమార్లు కలిసి వినతులు ఇవ్వడంతోపాటు లేఖలు రా శారు. ఎంపీ విజ్ఞప్తులను పరిశీలించిన కేంద్ర మంత్రి ఫ్లైఓవర్ మంజూరు చేశారు. నేషనల్ హైవేస్ అథారిటీ (ఎన్‌హెచ్‌ఏ) త్వరలో ఆ బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టనున్నది. తన విజ్ఞప్తి మేరకు ఫ్లైఓవర్ మంజూరు చేయడం పట్ల ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు.

## కుక్కలు ఇంట్లోకొచ్చి చంపేస్తున్నాయ్!



- వాటి కట్టడికి చర్యలు తీసుకోవాల్సిందే
- సూచనలు, సమీక్షలు సరిపోవు › 14
- ఫిర్యాదులకు హెల్ప్‌లైన్ ఏర్పాటు చేయాలి
- ప్రభుత్వానికి తేల్చి చెప్పిన రాష్ట్ర హైకోర్టు